7. I. నీవు దేవుని కుడి పార్శ్వంబున – నిత్యము మహిమాసీనుఁడవు –
II. నీవు మా న్యాయాధిపతివై – రావలయునని నమ్ముచుందుము –
I. పావనంబౌ నీ రక్తంబున – సేవకులకుఁ దోడ్పడు మిపుడే ॥ఓ॥
8. IV.నిత్య మహిమములో – నిఁక – నీదు భక్తులతో – న – గత్యముగ లెక్కించుము
వారలఁ – గని రక్షించుమి నీ సుజనంబుల ॥ఓ॥
9. IV. నీవు దీవించి – నీ నిత్య స్వాస్థ్యంబు – సు – జీవ మిడి వారలఁ
బాలించి – లేవఁగ నెత్తుము సతతము ప్రీతిల ॥ఓ॥
10. III. ఓ ప్రభువా పాపములో – నుండ కుండఁగఁ దోడ్పడుము –
మా ప్రభువా కరుణించు – మముఁ గరుణించుము దయతోడన్ ॥ఓ॥
11. II. ఓ ప్రభుండా నిన్ను నమ్మి – యున్న మాకుఁ బ్రేమఁ జూపు –
I. శ్రీ ప్రభుండా నిన్నే నమ్మితి – సిగ్గునొంద నీయకుము ॥ఓ॥

– మల్లెల దావీదు

## 32 అర్పణ కీర్తన

(దావీదు కీర్తన 51:16-19.)

రా – హిందూస్థాని తోడి (చాయ: ఆహా, ఎంతటి శ్రమలు) తా – త్రిపుట

దహన బలి నీకు నసిష్టము – మరియు – దైవ బలులు విరిగిన యాత్మయే = యెహోవ దేవ విరిగి నలిగిన – యట్టి – హృదయం బలక్ష్యంబు సేయవు ॥ దహన॥

1. నీ కటాక్షముతో సీయోనున – కిపుడే – నెనరుతోడను మేలు చేయుమి = ప్రాకటంబుగను యెరూషలే – మునకుఁ – బ్రాకారములను గట్టించుమి ॥దహన॥
2. అంతట నీతియుక్తంబు లౌ – బలుల – యాగముల సర్వాంగ హోమ ముల్ = ఎంతో యిష్టంబౌ బలిపీఠము – మీఁద – నెన్నో కోడెల జనులర్పించు తురు ॥దహన॥

– మల్లెల దావీదు



## 33 *Before Jehovah's throne*

1. యెహోవ గద్దె ముందట
జనంబులార మ్రొక్కుఁడి
యెహోవ దేవుఁడే సుమీ
సృజింపఁ జంపఁ గర్తయే.
2. స్వశక్తిచేత నాయనే
మమున్ సృజించె మట్టిచే
భ్రమించు గొఱ్ఱె రీతిగాఁ
దప్పంగ మళ్లీ చేర్చెను.
3. సుకీర్తి పాడి గుంపులై
ప్రసిద్ధిచేతు మాయనల
జగత్తు వేయి నోళ్లతో
స్తుతించు దివ్యమౌ ధ్వనిల.
4. ప్రభుత్వ ముందు నంతకుల
అగున్ నీ ప్రేమ నిత్యము
చిరంబు నీదు సత్యము
వసించు నెల్లకాలము.

– ఐజక్ వాట్స్

అను: ఈ. న్యూవెల్

## 34 *Come,Thou Almighty King*

1. సర్వేశా! రమ్ము నీ
సన్నిధి కాంతి నొ
సంగు మాకు
సత్య సనాతన
సర్వాధికారుఁడా
సదా మమ్మేలుము
సర్వోన్నతా!
2. నిత్యంపు వాక్యమా!
నీదగు ఖడ్గము
నిమ్ము మాకు
నీ నిజ భక్తులన్
నీ వాక్య ప్రియులన్
నింపు నీ యాత్మతో
నింపు మీర.
3. రమ్ము మహాత్మ! మా
కిమ్ము నీ యాత్మను
రమ్ము వేగ
రక్తితో నిప్పుడు
రమ్ము మా మధ్యకు
రక్షించు మమ్మును
రంజిల్లఁగన్.
4. స్తోత్రం పవిత్రుఁడా!
స్తోత్రంబు త్రేకుండా!
స్తోత్రం సదా
ధాత్రి నీమహిమ
నేత్రంబులు గను
మీ, "త్రాహిమాం" యని
వేఁడు వారిల.

– చార్లెస్ వెస్లీ

అను: ఒంగోలు దావీదు